B.K. YADAV FOUNDATION

ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబర్ 12, 2024


సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



మా పాఠకులకు,
రిపోర్టర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు

## విజయదశమి శుభాకాంక్షలు

ఈ పండుగ
మీ జీవితం
సుఖసంతోషాలను
ప్రసాదించాలని
మనస్ఫూర్తిగా
కోరుకుంటూ..






**బద్దుల శ్రీధర్ యాదవ్**
సీఎండి
బీకే మీడియా





# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ అనిల్ యాదవ్





బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ లోని శ్రీ సాయి కృపా నగర్ కాలనీ , జయభారత్ నగర్ కాలనీ , విజయపురి కాలనీ , పాశ్ కాలనీ ఫేస్ 2 , సాయి సామ్రాట్ నగర్ కాలనీ , దాసరి నారాయణరావు కాలనీ మంత్రాల చెరువు దగ్గర మున్నూరు కాపు సంఘం వారు నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా 16 వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, కర్మాన్ ఘాట్ దేవస్థానం డైరెక్టర్ శ్రీ మేకల యాదగిరి , జిల్లెల్లగూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వివిధ కాలనీల వాసులు , మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమమైన బతుకమ్మలకు మొదటి , రెండవ , మూడవ బహుమతులను మరియు ఈ ఉత్సవాలలో తీసుకొచ్చిన ప్రతి బతుకమ్మకు కన్సోలేషన్ బహుమతులు తన సొంత ఖర్చులతో కార్పొరేటర్ అనిల్ యాదవ్ అతిథుల చేత అవార్డు గ్రహీతలకు బహుమానాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు దేవున్ని పూవ్వులతో పూజ చేస్తామని కానీ పువ్వులనే పూజించే రోజు బతుకమ్మ పండుగ అని , మన తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పండుగ అని కొనియాడారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ప్రజలందరికీ ఆయన ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యాశాఖ.. సమూల ప్రక్షాళన

విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నామని, అందుకే ఆ శాఖను తన వద్దే పెట్టుకున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వంపై నమ్మకం కలిగించామన్నారు. పేదలకు విద్యను చేరువ చేయాలన్న సదుద్దేశంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని వెల్లడించారు. 1972లో పీవీ నర్సింహారావు దార్శనిక ఆలోచనతో రెసిడెన్షియల్ స్కూల్ విధానాన్ని తీసుకొచ్చారని, అలాంటి స్కూల్‌లో చదువుకొనే బుర్రా వెంకటేశం వంటి వారు ఐఏఎస్ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంతోపాటు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని ఎన్నికలకు ముందు మాట ఇచ్చామని, ఆ దిశగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కొందుర్గులో రూ.125కోట్లతో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు చేయగా.. మిగతా చోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పేదలకు విద్యను దూరం చేసేందుకు కేసీఆర్ కుట్ర పన్నారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో 5వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేశారని గుర్తు చేశారు. పేదలందరూ గొర్రెలు బర్రెలు, పందులు మేపుతూ చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. చదువుకునే విద్యార్థులను కూడా కులాల వారీగా విభజించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరు గురుకులాలు ఏర్పాటు చేసి.. ఇరుకు గదుల్లో విద్యార్థులను బంధించారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు చదువుకుంటే ప్రశ్నిస్తారనే భయంతో.. వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆరోపించారు. 33 జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలను దిగమింగి పార్టీ భవనాలు కట్టుకున్నారు కానీ.. పేద పిల్లలు ఉండే హాస్టళ్లు, గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదని దుయ్యబట్టారు. చివరకు ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలూ కల్పించలేదని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్ల మేర అప్పులు చేసిన కేసీఆర్.. పాఠశాలల్లో సదుపాయాల కోసం రూ.10వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు.

### సున్నా వచ్చినా.. జ్ఞానోదయం కాలేదు?

పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినా.. బీఆర్ఎసకు జ్ఞానోదయం కాలేదని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ వాళ్లకు జ్ఞానోదయం కాకున్నా ఫర్వాలేదు. మా మిత్రుడు మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఏమైందో అర్థం కావడం లేదు. ఆయనంటే నాకు గౌరవం ఉంది. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నా నాకు అభ్యంతరం లేదు... పేద విద్యార్థుల కోసం రూ.కోట్లు వెచ్చించి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తుంటే ఎందుకు తప్పుపడుతున్నారు? పేదలకు విద్య, వైద్యం దూరం చేసిన ఆ దొరల పక్కనే చేరి మమ్మల్ని విమర్శించడం దారుణం. కేసీఆర్ వారసులు రాజ్యాలు ఏలాలి.. వందల కోట్లు దోచుకోవాలి..పేదలు మాత్రం బర్రెలు, గొర్రెలు, పందులు కాసుకోవాలా?" అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే 90 రోజుల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, తాజాగా 11వేలమంది టీచర్లను నియమించామని గుర్తు చేశారు. "ఎవరితోనైనా చెలగాటం ఆడవచ్చు కానీ.. టీచర్లతో చెలగాటమాడితే కష్టం. టీచర్లు ఏమీ అనరు గానీ.. పోలింగ్ బూత్‌ల్లో వారు చేయాల్సిన పని చేస్తారు" అని చలోక్తి విసిరారు.



### నేను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినే

తాను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినేనని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని రెసిడెన్షియల్ స్కూల్లో చదివానని గుర్తు చేసుకున్నారు. వచ్చే రెండేళ్లలో తెలంగాణ విద్యా వ్యవస్థ.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. తమ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకులం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులు మణి తేజ, శృతి పేర్కొన్నారు. సభలో ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం గొప్ప విషయమంటూ ఆ ఇద్దరు విద్యార్థులను సీఎం అభినందించారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లికి రానున్నారు. కుటుంబసభ్యులతో కలిసి దసరా ఉత్సవాల్లో పాల్గొననున్నారు. అలాగే, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

### అన్ని వర్గాలు కలిసి మెలసి ఉండేలా..

ఒక్కో సమీకృత గురుకులాన్ని 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని, రూ.125కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలు కల్పిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. 2500 మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా వీటిని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇక్కడ చదువుకునే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎసలు ఇక్కడ నుంచే రావాలని తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వేర్వేరుగా గురుకులాలు ఉంటే వారి మనసుల్లో బాధ ఉంటుంది. మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారు.. వేరుగా పెడుతున్నారనుకునే ప్రమాదం ఉంది. అందుకే చిన్నప్పటి నుంచి అందరూ కలిసి మెలిసి ఒకే చోట సోదర భావంతో ఉంటే భవిష్యత్తులో వారి మధ్య కల్మషాలు ఉండవు. అందుకే కులమతాలకు అతీతంగా పిల్లలంతా కలిసి ఉండాలనే సమీకృత గురుకులాలు తెస్తున్నాం" అని తెలిపారు.


## తెలంగాణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 9 రోజులపాటు తీరొక్క పూలతో గౌరమ్మను పూజిస్తూ బతుకమ్మ ఆటపాటలతో మహిళ శక్తిని, మహిళ సమైక్యతని చాటిన మహిళా మణులకు శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రులతో మాల ధారణతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన భక్తులకు నేడు విజయదశమి పండుగను కుటుంబ సభ్యులతో బంధు మిత్రులతో జరుపుకుంటున్న అందరికీ ఆ దుర్గా దేవి దివ్య ఆశీస్సులు ఉండాలని అష్టశ్వర్యాలు కలుగజేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు

**తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్**

## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు




తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 9 రోజులపాటు తీరొక్క పూలతో గౌరమ్మను పూజిస్తూ బతుకమ్మ ఆటపాటలతో మహిళ శక్తిని, మహిళ సమైక్యతని చాటిన మహిళా మణులకు శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రులతో మాల ధారణతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన భక్తులకు నేడు విజయదశమి పండుగను కుటుంబ సభ్యులతో బంధు మిత్రులతో జరుపుకుంటున్న అందరికీ ఆ దుర్గా దేవి దివ్య ఆశీస్సులు ఉండాలని అష్టశ్వర్యాలు కలుగజేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డా, ర్యాకల శ్రీనివాస్**



## 1023 శ్రీచక్రాల, 33 శివలింగాల, దేవతా విగ్రహాల ప్రతిష్ట

చౌటుప్పల్ రూరల్, వార్తమిర్రర్ : శ్రీచక్ర మహా ప్రతిష్ఠతో రమణేశ్వరం కీర్తి కిరీటంలో మరో కలికి తురాయి చేరింది. 1023 శ్రీచక్రాల, 33 శివలింగాల, దేవతా విగ్రహాలకు సిద్ధగురు శ్రీరమణానంద మహర్షి ఆధ్వర్యములో వేదమంత్రాలతో, తాంత్రిక మంత్రాలతో దాతలచే ప్రాణ ప్రతిష్ట భక్తుల మంత్రజల సమర్పణతో నభూతో నభవిష్యతి అన్న విధంగా వైభవంగా జరిగినవి. రమణేశ్వరంలో దాతలతో, భక్తులతో జనం పోటెత్తింది. ఎటు చూసినా ఓం ఐం క్లీ సౌ: సౌ: క్లీ ఐం శ్రీచక్రేశ్వరాయ నమః మంత్ర జపాలతో రమణేశ్వరం మారుమ్రోగింది. మహర్షి 1023 శ్రీచక్రాలకు, 33 శివ లింగాలకు, దేవతా విగ్రహాలకు మంత్ర జలం సమర్పించి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. సాయంత్రం 16 సన్నిధాలలోని 1023 శ్రీచక్రాలకు, 33 శివలింగాలకు, పంచలోహ దేవతా విగ్రహాలకు, ప్రస్తారత్రయ శ్రీచక్రాలకు బలిప్రదానం, దాతలచే నేత్రోన్మీలనం, మంత్రజల అభిషేకం, విశేష అభిషేకాలు జరిగాయి. శ్రీచక్ర మహాలయం శ్రీచక్రాలతో కళకళలాడుతోంది. దేవీ నవరాత్రుల సందడితో నవనవలాడిన మహాలయం సరికొత్త సొబగులను సొంతం చేసుకుంది. మహర్షివారి ప్రవచనాలతో, నిత్యాన్నదాన కార్యక్రమాలతో భక్తులకు జ్ఞానామృతం, భోజనామృతం లభించింది. దాతలంతా రమణేశ్వరంలో మూడు రాత్రుల నిద్ర చేసి ఆధ్యాత్మిక అనుభవాలను, పరిమళాలను ఆస్వాదిస్తున్నారు.

## యుద్ధం.. పరిష్కారం కాదు!

సమ్మిళిత, ప్రగతిశీలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా దక్షిణ చైనా సముద్రంలో శాంతిభద్రతలు, సుస్థిరత నెలకొనడం యావత్ ప్రాంతానికీ మేలు చేకూరుస్తుందన్నారు. సముద్రచట్టంపై ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ (యూఎన్‌క్లోస్)కు అనుగుణంగా సముద్రతల కార్యకలాపాలు నడవాలని.. సముద్రతలం, గగనతల స్వేచ్ఛ అత్యవసరమని నొక్కిచెప్పారు. అన్ని దేశాలూ అభివృద్ధిపైనే దృష్టిపెట్టాలని.. విస్తరణవాదంపై కాదని తేల్చిచెప్పారు. ఇతర దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలని, వాటి విదేశీ విధానాలపై ఆంక్షలు విధించరాదని స్పష్టంచేశారు. మానవతాకోణంలో చర్చలు, దౌత్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 'విశ్వబంధు'గా భారత్ ఈ దిశగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుందని హామీ ఇచ్చారు. ప్రసంగం మొదలుపెట్టేముందు.. గతనెలలో ఆగ్నేయాసియా, దక్షిణ చైనాలను అతలాకుతలం చేసిన 'టైఫూన్ యాగీ' మృతుల కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కాకినాడ

## డీఎఫ్‌వోపై పవన్ సీరియస్

అమరావతి, అక్టోబరు 11 : కాకినాడ జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో) డి.రవీంద్రనాథ్‌రెడ్డిపై డిప్యూటీ సీఎం, అటవీ మంత్రి పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. ఇటీవల శ్రీసత్యసాయి జిల్లా నుంచి కాకినాడకు బదిలీపై వచ్చిన రవీంద్రనాథ్‌రెడ్డి.. పవన్‌తో తనకు సన్నిహిత సంబంధాలున్నట్లు చెప్పుకొంటున్నారని.. మైనింగ్, అటవీ శాఖ రేంజర్లతో సమావేశాలు పెట్టి, మైనింగ్ వాహనాలు బయటకు వెళ్లడానికి వీల్లేదని, తాను చెప్పినప్పుడే పంపాలని హుకుం జారీ చేశారని ఆరోపణలు వచ్చాయి. ఎటువంటి ఇబ్బంది ఉన్నా.. తాను చూసుకుంటానని, డిప్యూటీ సీఎం పేషీతో, అవసరమైతే పవన్‌తో స్వయంగా మాట్లాడతానని చెప్పారంటూ ఫిర్యాదులు వచ్చాయి. ఈ విషయాలు తన దృష్టికి రావడంతో పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రవీంద్రనాథ్‌రెడ్డిపై వెంటనే విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తన పేరు, తన కార్యాలయం పేరుతో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని పవన్ హెచ్చరించారు.



## అనాధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

### - తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

హైదరాబాద్, అక్టోబర్11(వార్త మిర్రర్):హైదరాబాద్ రామంతపూర్ డాన్ బాస్కో అనాధ పిల్లల ఆశ్రమంను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక శు క్రవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆశ్రమ ఫాదర్తో మాట్లాడటం జరిగింది. డాన్ బాస్కోలో ఉంటున్న చిన్నారులు చదువులలో, చేతివృత్తుల్లో ఎంతో ప్రావీణ్యం సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని గోపి రజక అన్నారు. ప్రతిఒక్కరు సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని చేయించాలని అన్నారు. 'పే బ్యాక్ టు సొసైటీ ' అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను గుర్తుచేసుకున్నారు. చిన్నారులకు, తెలుగు రాష్ట్రాల రజక బంధుమిత్రులకు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేస్తు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.





## ఇంటర్నేషనల్ హ్యూమన్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ ను కలిసి నగర్ కర్నూల్ హ్యూమన్ రైట్స్ టీం

నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి వార్త మిర్రర్11/10/2025 ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఆవంచ సాల్వాచారి అండ్ టీం ఈరోజు హైదరాబాద్ బంజారా హిల్స్ తాజ్ కృష్ణ హొటల్లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వరల్డ్ ఆర్గనైజేషన్స్ ఛైర్మన్ ను కలవడం జరిగింది మాతోపాటు పలు డిస్టిక్ టీములు కలవడం జరిగింది అదే తరుణంలో టీం సభ్యులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ పబ్లిక్ లకు ఎలాంటి న్యాయం చేయాలి ప్రజలకు సంబంధించిన సమస్యలపై స్పందించని అధికారులపై ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ పలు చర్యలు తీసుకొని న్యాయం జరిగేలా పనిచేస్తుందిప్రజలకు స్పందించినప్పుడు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎలాంటి చర్యలు తీసుకోవాలి అధికారులు స్పందించనప్పుడు మాకు ఫోన్ చేస్తే నేనే అధికారులతో మాట్లాడి సమస్యలు సాల్వ్ చేసేటట్లు మాకు సూచనలు చేశారు ఇంకా పలు అంశములపై సుదీర్ఘ చర్చలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వారికి సూచన ఇవ్వడం జరిగింది తెలంగాణలో ఈ పలు డిస్టిక్ల అధ్యక్షులు వారి యొక్క టీమ్లు పాల్గొన్నారు

## 3.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.



కల్వకుర్తి అక్టోబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో సత్యం అనే వ్యక్తి నివాసం లో పిడిఎస్ రైసు నిలువ ఉంచారనే సమాచారం మేరకు సివిల్ సప్లై డిటి రాఘవేందర్ రెడ్డి,ఎస్ఐ మాధవరెడ్డి తనిఖీ చేయగా. సత్యం ఇంట్లో 3.5 క్వింటాళ్ల పిడిఎస్ రైసును గుర్తించి,బియ్యాన్ని సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ మాధవ రెడ్డి తెలిపారు.



## బీపీఎల్ సీజన్ 07 క్రికెట్ పోటీల విజేత యస్ఆర్ నైట్ రైడర్స్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిసాయి. నాలుగు ప్రాంచైజీలు జెసి వారియర్స్, జిఎమ్ సిక్సర్స్, యస్ఆర్ నైట్ రైడర్స్, 2008-09 డ్రీం ఛాంపియన్స్, పోటీలో తలపడగా యస్ఆర్ నైట్ రైడర్స్ విజేత గా నిలిచింది. 2008-09 డ్రీం ఛాంపియన్స్ ద్వితీయ బహుమతి సాధించింది. యస్ఆర్ నైట్ రైడర్స్ జట్టు విజయం పట్ల ప్రాంచైజీ ఓనర్ సోమ రమేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ఐ సుధీర్ రావ్ మాట్లాడుతూ, యువత, విద్యార్థులు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థలకు, బానిస అవ్వకుండా ఆటలలో, చదువులో రానించి మంచి పౌరులుగా ఎదగాలని, డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి భాద్యత అనే మోటో తో టోర్నమెంట్ నిర్వహించడాన్ని అభినందించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ ఎస్ఐ రవీందర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, వైస్ ఎంపిపి మహేశ్వర్ రావ్, గుర్రం మహేందర్ గౌడ్, సోమ రమేష్ రెడ్డి, పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, మామిడాల నాగరాజు, కటుకం మధుసూదన్, ఆర్గనైజర్స్, రవిష్ రెడ్డి, సత్య, దివాకర్, జితేందర్, రాము, జయంత్, కామని హరీష్, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల మనుగడకు అంకితభావం తో విధులు నిర్వహించండి

### మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11

డియస్సీ-2024 ద్వారా నూతనంగా నియామకం కాబడిన రాయికల్ మండలం లోని 23 మంది ఉపాధ్యాయులకు పిఆర్ టియు-టిఎస్ అధ్వర్యంలో స్థానిక ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అభినందనల కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుత్తు ప్రభుత్వ బడుల మనుగడకు నూతన ఉపాధ్యాయులు అంకితభావం తో విధులు నిర్వహించాలని ప్రభుత్వ బడుల లోనే నాణ్యమైన విద్య అందుతుందని రుజువు చేసే విధంగా పని చేసి, మంచి విద్యా ఫలితాలను రాబట్టాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు గా విచ్చేసిన పీఆర్టీయు జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపెల్లి ఆనందరావు మాట్లాడుత్తు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి గల సంఘం పీఆర్టీయు అని ఇప్పుడు ఉపాధ్యాయులు పొందతున్న సౌకర్యాలు పీఆర్టీయు పని తనం వలనే అని అన్నారు. భవిష్యత్తులో క్షుడ ఉపాధ్యాయులు సంక్షేమం బాధ్యత తమదేనని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నూతన ఉపాధ్యాయులు తమ ఉద్యోగం కొరకు పడిన కష్టాలను పంచుకున్నారు. ఈ ఉద్యోగాలు రావడం పట్ల వారు సంతోషం తెలిపారు. ఆనంతరం 23 మంది నూతన ఉపాధ్యాయులకు యంఈఓ మరియు ఆనందరావు లు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల



శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, బొమ్మకంటి రవికుమార్, రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం, లక్కడి రాజరెడ్డి, తాటిపెల్లి వేణుగోపాల్, మిట్టపెల్లి రాజేందర్ రావు, రాజ్ మహ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల నాయకులు అభయ్ రాజ్, ఉసుకోల రాము, సిలివేరి రమేష్, చిలివేరి విజయ్, ద్యావనపెల్లి సురేందర్, మాచర్ల మహేష్ , ఎలిగేటి నరేష్,తాటిపాముల రమేష్, ఎద్దండి రమేష్, రాజేశం, నరేష్ మరియు నూతన ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఉత్తమ ప్రతిష్ట పురస్కార అవార్డు అందుకున్న.

### వివేకానంద యువ కేంద్ర దుర్గాదేవి వచ్చిన కమిటీ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని. వివేకానంద యువ కేంద్ర.వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపానికి ఎన్ఎస్ ఎస్ఎఫ్ మీడియా మరియు ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ వారు అందిస్తున్న ఉత్తమ పురస్కార అవార్డు ఎన్ఎస్ఎస్ ఎఫ్ మీడియా ప్రతినిధి గణేష్ సాగర్ సహకారంతో దుర్గా దేవి ప్రతిష్ట 2024 ఉత్తమ పురస్కారం అవార్డును దుర్గాదేవి నిర్వాహకులు అందజేసిన స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ ప్రాపర్టీ సురేష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవ సమితి నిర్వాహకులు అమ్మవారి మండపాన్ని ఒక ఆలయం లాగా అద్భుతంగా నిర్మించి భక్తిశ్రద్ధలతో విభిన్న రూపాల్లో అమ్మవారి దర్శనాలు ప్రజలకు చూపిస్తూ మాల ధారణతో అమ్మవారికి పూజలు నిర్వహించినందుకు గాను ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ మరియు ఎన్ఎస్ఎస్ఎఫ్ మీడియా జాతీయ వార పత్రిక ద్వారా అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు నర్రా ప్రశాంత్ రెడ్డి ,వంగరి రఘుపతి, ఉప్మాగుల గిరి గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్ ,పాశం రాము ,ఢిల్లీ వెంకట్ గౌడ్, సురపల్లి వెంకటేష్ ,గొల్లూరి యాదగిరి సాగర్, వినయ్ యాదవ్



,హైకోర్టు అడ్వకేట్ రాపర్తి వెంకటేష్ గౌడ్ ,నీళ్ల లింగస్వామి గౌడ్, రాసాల యాదయ్య ,బాకారం నాగరాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు

## సంపూర్ణ విప్లవం'లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ జయంతి'

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 11 ....లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతి లో ప్రొఫెసర్ సింహాద్రి సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ వీరు గొప్ప స్వాతంత్ర సమరయోధులు అని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో సూపర్ విప్లవకారునిగా గుర్తింపు వచ్చిందన్నారు. మాత్మ గాంధీ పిలుపుమేరకు1942 క్విట్ ఇండియా ఉద్యమంలో అత్యంత క్రియాశీలకంగా పాల్గొని లాహెూర్ జైల్లో నిర్బంధించబడ్డారు.కాంగ్రెస్ లో భాగంగా 1931లో కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపక జనరల్ సెక్రెటరీగా జేపీ ఎన్నుకోబడ్డారన్నారు. ఆచార్య నరేంద్ర దేవ్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, అరుణ అసఫ్ అలీ లాంటి సమాజ్వాదిల తో కలిసి రాజకీయ పోరాటాన్ని కొనసాగించారని చెప్పారు. వీరు సర్వోదయ ఉద్యమంలో భాగం పంచుకున్నారని. 1974 బీహార్ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించి కరప్షన్ కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్వహించినారు. బీహార్ విద్యార్థి ఉద్యమ నాయకులు లాలు ప్రసాద్ యాదవ్ నితీష్ కుమార్ మొదలైన వారు సంపూర్ణ క్రాంతిలో భాగం పంచుకున్నారు. ఆనాటి ఇందిరా గాంధీ ప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా పోరాడటంతో 1975 విధించిన ఎమర్జెన్సీ లో భాగంగా జైలులో నిర్బంధించబడ్డారు. వారి నాయకత్వంలో ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి జనతా పార్టీని స్థాపించి 1977 ఎన్నికలలో కాంగ్రెస్ను ఓడించి కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబడిందన్నారు. జేపీని భారత రాష్ట్రపతి పదవికి జనతా పార్టీ నిర్ణయించినప్పటికీ వారు తిరస్కరించినారు. జేపీ 1979 లో పరమపదించినారు. మరణానంతరం 1999లో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును, 1960 ప్రాంతంలోని మెగసేసే అవార్డు గ్రహీతగా నిలిచారు.వారు అమెరికాలో డిస్కాన్సిల్ యూనివర్సిటీలో విదేశీ విద్యను అభ్యసించి భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడం




జరిగింది. ఈనాటి కేంద్ర ప్రభుత్వ అథారిటేరియన్, వ్యక్తి కేంద్ర, ఆ ప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక పాలనను నిలువరించడానికి మరో సంపూర్ణ క్రాంతి ఉద్యమం రావాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ సింహాద్రి తెలియజేసినారు. జయప్రకాష్ నారాయణ జయంతి సభలో పలువురు సమాజ్వాది పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ వెంకట్రాజయ్య ఈ సమావేశంలో ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎం. బాలు యాదవ్, పి శ్రీనివాస్, డాక్టర్ జీవన్, ఆర్ రాజేష్, ఏం ప్రవీణ్ పాల్గొన్నారు.



## తుల్జాభవాని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నేరేడు గోమ్ము అక్టోబర్ 11 వార్త మిర్రర్: నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ తుల్జాభ వాని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తుల్జాభవాని అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలని అకాంక్షించారు.ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాం తత లభిస్తుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ తొల్లి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ఆలయాలకు మహర్దశ వచ్చింది అని ఆయన గుర్తు చేశారు.ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ తొల్లి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ వైస్ ఎంపీపీ అరేకంటి ముత్యాలమ్మరాములు,కేతవత్ రవీందర్,రమావత్ మోహన్ కృష్ణ,మాజీ సర్పంచులు పంబాల అంజయ్య,పల్స వెంకటయ్య,దూడ బావోజీ,బషీర్, వాడిత్య బాలు, కుంభం నరేష్,రమావత్ తులిసిరం,బొడ్డుపల్లి కృష్ణ ,తరుణ్ ,రమేష్, శోభన్, పాల్గొన్నారు



## హెచ్ పి పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి అక్టోబర్ 11 వార్త మిర్రర్ కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్ ముంతల్ పహాడ్ గ్రామ సమీపంలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం ఎమ్మెల్యే గారిని పెట్రోల్ బంక్ యజమాని శాలువాతో సత్కరించారు.నాణ్యమైన పెట్రోల్, డీజిల్ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వెణుధర్ రెడ్డి, సిపిఐ నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,జాల నర్సింహా రెడ్డి,పసునూరి యుగంధర్ రెడ్డి, పున్న వేంకటేశ్వర్లు, పి పి ఆర్ యువజన విభాగ నాయకులు కిన్నెర హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు యూనూస్,గంధం సురేష్,రాజు నాయక్,యాదగిరి, భాస్కర్,రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని శ్రీగిరి పర్వతంపై కొలువు దీరిన కనకదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న నవ తెలంగాణ పాత్రికేయులు నాగిరెడ్డి రఘుపతిని, నేటివార్త పాత్రికేయులు తీగుల్ల గోపిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గౌరవ ప్రదంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, అర్చకు లు పాల్గొన్నారు.



## సీతాఫల్మండి బీదల బస్తి లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 11....సికింద్రాబాద్ సీతాఫల్మండి డివిజన్ బీదల బస్తి నందు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తన నిధుల నుండి ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫిజికల్ గా మంచి దృఢంగా ఈ జీమ్ ల ద్వారా ప్రయోజనం చేకూర్చుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు . ప్రపంచం నేను యోగాను పరిచయం చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అని ఈరోజు అందరూ యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తన పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీలలో అనేక ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేశానని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కిషన్ రెడ్డి అన్నారు ఇంకా తన నిధుల ద్వారా అన్ని నియోజకవర్గాలలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నానని కిషన్ రెడ్డి అన్నారు. స్థానికంగా నామాలు గుండులో ని వీరాంజనేయ స్వామి ఆలయంలో దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయంలో దుర్గామాతకు పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి,కనకట్ల హరి, కందడి నాగేశ్వర్ రెడ్డి,వేణు యాదవ్,పోచయ్య, రవి ప్రసాద్ గౌడ్, భాస్కర్ గిరి, ప్రభు గుప్తా,మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, వీరన్న, శ్యామ్, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, కె. నాగేశ్వరరావు,సేతు మహేష్, అనూష,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండ మండలంలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ వేడుకలు



ఊర్కొండ అక్టోబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి :- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ఊర్కొండ మండలం పురవీధుల్లో పద సంచలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా జిల్లా ప్రచార ప్రముఖ్ గన్నోజు భాస్కరాచారి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఆర్ఎస్ఎస్ అంటే క్రమశిక్షణతో ఉంటుందని దేశానికి ఎంతో మంది నాయకులను అందించిన ఘనత ఆర్ఎస్ఎస్ కు దక్కుతుందని అన్నారు.మానవసేవే మాధవసేవ అన్న సిద్ధాంతం తూచా తప్పకుండా పాటిస్తుందని,ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.దేశంలో హిందువుల, హిందూ దేవుళ్ళ పై దాడులు జరుగుతున్నాయని మనం సంఘటితం కాకుంటే ఇది ఇలానే కొనసాగుతాయని వీటిని ఆపాలంటే మనం అందరం కలిసికట్టుగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ ఆంజనేయులు,విభాగ్ ప్రహసేవ ప్రముఖ్ రవి,జిల్లా శారీరక రమేష్, జిల్లా ధర్మ జాగరణ ప్రముఖ్ రాజు, ఖండ కార్యవాహ నంబీ బీరప్ప, వివిధ గ్రామ స్వయం సేవకులు, నాయకులు పాల్గొన్నారు.




## ముస్తాబవుతున్న కొండారెడ్డిపల్లి.

కల్వకుర్తి అక్టోబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- సీఎం రేవంత్ రెడ్డి స్అంహాంగం రాకతో కొండారెడ్డిపల్లి ముస్తాబవుతోంది.దసరా పండగకు కుటుంబంతో స్వగ్రామానికి వచ్చే ఆనవాయితీ పాటించే రేవంత్ రెడ్డి ఈ సారి సీఎం హోదాలో తొలిసారి సొంతూరుకు రానున్నారు. కొండారెడ్డిపల్లి గ్రామానికి మంజూరైన వివిధ అభివృద్ధి పనులను కలెక్టర్ నిరంతరం సమీక్షిస్తున్నారు.సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక కావడంతో గ్రామంలోని ప్రతి ఇంటికి రూఫ్టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నారు.కొత్త గ్రామ పంచాయితీ భవనం, లైబ్రరీ,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం పూర్తి కావచ్చింది. గ్రామ పంచాయతీ భవనానికి సీఎం ఫ్యామిలీ స్థలాన్ని సేకరించి విరాళంగా అందజేసింది.ఈ స్థలం లో సీఎం తండ్రి స్వర్గీయ ఎనుముల నర్సింహారెడ్డి స్మారక గ్రామ పంచాయతీ భవనం నిర్మించారు. దివంగత ఆర్మీ జవాన్ యాదయ్య స్మారకార్థం రూ.55లక్షలతో లైబ్రరీ నిర్మించారు.రూ.45 లక్షలతో వెటర్నరీ హాస్పిటల్,రూ"70 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్,రూ.39 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్,రెనోవేషన్,రూ.25 లక్షలతో బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్,మాడ్రన్ బస్ షెల్టర్, పార్క్,ఓపెన్ జిమ్,రైతు వేదిక పునరుద్ధరణ,రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు.

## వివేకానంద యువ కేంద్ర అధ్యక్షునిగా రాపర్తి వెంకటేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 11:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువకేంద్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్ ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా గొల్లూరి యాదగిరి సాగర్, సురపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నర్ర ప్రశాంత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత 35 సంవత్సరాలుగా అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొత్త సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని తీర్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కమిటీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రసాల యాదయ్య సాగర్, వంగరి రఘు, బాకారం నాగరాజు, పాశం రాము, నీళ్ల లింగస్వామి గౌడ్, తెలంగాణ బిక్షం, రాపర్తి సురేష్, దోర్నాల శ్రీనివాసులు, నీళ్ల శ్రీధర్, ఉప్మాగుల గిరిబాబు, గొల్లూరి శివానంద సాగర్, కడారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్దిని అవతారంలో దేవీ దర్శనం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 11 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ వారి ఆధ్వర్యంలో మరియు సంఘమిత్ర శివాజీ యూత్ వారి ఆధ్వర్యంలో. దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా,శుక్రవారం రోజు దుర్గాదేవి మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనం ఇచ్చింది. ఈ అవతారంలో అమ్మవారు మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని స్థాపించిన విజయాన్ని సూచిస్తుంది. నవరాత్రి తొమ్మిదవ రోజు, మహర్నవమి సందర్భంగా దుర్గాదేవిని మహిషాసుర మర్దిని రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంలో భక్తులు వడపప్పు, పులిహోర, పానకం వంటి ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు. మహిషాసుర మర్దిని స్తోత్రం, ఇతర పూజా కైంకర్యాలతో అమ్మవారిని ఆరాధించారు.ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భవాని దీక్ష స్వాములు, మహిళలు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



## దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి.

కల్వకుర్తి. ఆమనగల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- ఆమనగల్ మున్సిపాలిటీలో 3వ వార్డులో సాకిబండ తాండలో తుల్జా భవాని నూతన గుడి ప్రారంభం ఉత్సవంలో పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో హిందు ధర్మాన్ని రక్షిస్తూ నిరంతరం హిందూ పండుగలను ఎంతో ఘనంగా జరుపుకోవాలని రానున్న రోజుల్లో మన పిల్లలను హైందవ ధర్మం గురించి భక్తి గురించి తెలియజేపాలని తండవాసులను ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత పాల్గొని హిందూ ధర్మాన్ని రక్షించాలని పిలుపు నివ్వడం జరిగింది. వారితో పాటు ఆమనగలు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్ గారు ,వైస్ చైర్మన్ దుర్గయ్య గారు ,కౌన్సిలర్స్ చెన్నకేశవులు ,గోరటి నరసింహ,రవి రాథోడ్,బాలు, శేఖర్,గోపాల్,వినోద్, మణిపాల్, పత్యా నాయక్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తెలుగు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబరాలు

విశాఖపట్నం వార్త మిర్రర్ టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు ఘనంగా జరిపారు. ఈ మేరకు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంగణంలో ఓ ప్రముఖ సమావేశ మందిరంలో టీజేఎఫ్ పౌండర్ ఈశ్వర్ చౌదరి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు రాజకీయ నేతలు మరియు సినీ నటుడు కంచర్ల ఉపేంద్ర బాబు పాల్గొన్నారు. ముఖ్య నాయకులు మాట్లాడుతూ సమాజంలో జీతం ఎరగని యోధులు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే వ్యక్తులు ఎవరైనా ఉన్నారు అంటే వాళ్లు పాత్రికేయులనే వాళ్ల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్న టీజేఎఫ్ యూనియన్ వ్యవస్థాపకులు ఈశ్వర్ చౌదరి సేవలు అభినందించాలని అన్నారు.సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ అని పేరుకే చెప్పడమే తప్ప పెన్ను పట్టుకుని నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేయులు ఇప్పుడు లేరని యాజమాన్యం చెప్పే వివరాలు సేకరించడమే తప్ప ఒక మర మనిషి లాగా పాత్రికేయుడు తయారయ్యారని ఆయన ఆవేదనను ఎట్టిపరిచారు. అలాంటి వ్యక్తుల్లో నైతిక విలువలు పెంపొందించే విధంగా ఇలాంటి సంబరాలు దోహదపడతాయని టీజేఎఫ్ యూనియన్ వ్యవస్థాపకులు ఈశ్వర్ చౌదరి పేర్కొన్నారు. అనంతరం పసందైన విందు ఏర్పాటు చేశారు పాత్రికేయ మిత్రులకు మరియు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ గిఫ్ట్ ప్యాకేజ్ అందజేశారు. కార్యక్రమంలో కలిసేటి అప్పలనాయుడు నెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఎంపీ విజయనగరం, సాగి కాశీ విశ్వనాథ రాజు ఇండిపెండెంట్ డైరెక్టర్ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, జి.శ్రీనివాసరావు ఎండి వాజీ కమ్యూనికేషన్స్ వాజీ గ్రూప్ ఆఫ్ చానల్స్,,




కంచర్ల చిత్రం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కంచర్ల ఉపేంద్ర బాబు ప్రముఖ సినీ హీరో, కాంగ్రెంగుల వెంకట రామకుమార్ ఎండి లక్ష్మీ గాయత్రి హాస్పిటల్ ,కాశీ విశ్వనాథం చైర్మన్ విశ్వనాథ్ గ్రూపు విశాఖపట్నం ,బోడేపల్లి రఘు స్టేట్ డైరెక్టర్ సెల్ చైర్మన్ జనసేన పార్టీ ఈశ్వర్ చౌదరి ఫౌండర్ ప్రెసిడెంట్ తెలుగు జర్నలిస్ట్ ఫారం, టి రాజేంద్రప్రసాద్ తెలుగు జర్నలిస్ట్ ఫామ్, శ్రీకాంత్ సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, ఎం ఎం పరుశురాం అరకు పార్లమెంటరీ ఇంచార్జ్ బిజెపి పార్టీ, జర్నలిస్ట్ జర్నలిస్ట్ మిత్రుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కారానికి కార్యాచరణ.

విశాఖపట్నం వార్త మిర్రర్ జాతీయస్థాయిలో త్వరలో ఢిల్లీలో జరగనున్న జర్నలిస్ట్ ల ప్రత్యేక సమావేశానికి నగరానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొనడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమ హంతి నారాయణ్ లు తెలిపారు. శుక్రవారం ఇక్కడ అక్కయ్యపాలెం వద్ద ఒక ప్రైవేటు హోటల్లో శుక్రవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ కార్యవర్గాలు ప్రత్యేకంగా సమావేశం అయ్యాయి..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్లో ఢిల్లీ వేదికగా ఢిల్లీ జర్నలిస్ట్ యూనియన్( డీజే యూ )ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వాటి పరిష్కారాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేకంగా ఆ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. డీజేయూ అధ్యక్షులు ఎస్. కె.పాండే అధ్యక్షతన జరిగే ఈ సమావేశ లో పలు రాష్ట్రాల జర్నలిస్ట్ ల సంఘాల ప్రతినిధిలు పాల్గొంటారన్నారు. అలాగే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై ఈ నెల 16న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో విజయవాడ లో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు చెప్పారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్య వర్గం, జిల్లాల సంఘాల ప్రతి నిధులు సమావేశం లో పాల్గొని మంత్రి దృష్టికి పెండింగ్ సమస్యలను తీసుకువెళ్తామ న్నారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, అక్రిడేషన్ల సరళీకరణ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు, ప్రమాద బీమా పాలసీ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అన్ని కమిటీ ల్లో జర్నలిస్ట్ సంఘాలు కు ప్రాతినిధ్యము వంటి పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతామన్నారు. దసరా



పర్వదినం సందర్భంగా కార్యవర్గాల సభ్యులకు గంట్ల శ్రీనుబాబు, నారాయణ్ చేతులు మీదుగా మిఠాయిలు పంపిణీ చేసారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర రావు,మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కె. శ్రీనివాస రావు, ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ. సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవికుమార్, పి. ఎస్. ప్రసాద్,కోశాధికారి బి. సీతారామమూర్తి, ఉపాధ్యక్షులు ఎన్. రామకృష్ణ,కామాకుల మురళీకృష్ణ,కృష్ణమూర్తి నాయుడు, నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీలు జి. రాంబాబు, నగేష్,కార్యవర్గ సభ్యులు రవిశంకర్, చింతా ప్రభాకర్, కిషోర్, రాజశేఖర్, వెంకట్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బాలాపూర్ లడ్డు దేశ చరిత్రలో నిలిచిపోతుంది.. కొలను శంకర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 11 :....ఢిల్లీ లో ని ప్రధాని నరేంద్ర మోదీ, నివాసం కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కి అందే విధంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణేష్ లడ్డూను దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా నాకు సహకరించిన బిజెపి నాయకులు అరుణ్ సింగ్ ఎంపీ , బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , గణేష్ సింగ్ ఎంపి , బీజేపీ పార్లమెంట్ ఓబీసీ సంక్షేమ కమిటీ చైర్మెన్ , కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, డా కే లక్ష్మణ్. ఎంపీ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ కి , అధికారులకు మీడియా మిత్రులకు ఇతర నాయకులకు పేరు పేరునా మాజీ సింగల్ విండో చైర్మెన్ , బిజెపి తెలంగాణ రాష్ట్ర సీనియర్ నేత కొలన్ శంకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు

## నూతన ఏజీపీలుగా ఎంపికైన వెంకట్ రెడ్డి శ్రీధర్ గౌడ్



మిర్యాలగూడ అక్టోబర్ 11:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం సీనియర్ సివిల్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టుల్లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లుగా స్థానిక న్యాయవాదులు జి.వెంకట్ రెడ్డి, ఎం. శ్రీధర్ గౌడ్లను నియమిస్తూ రాష్ట్ర న్యాయ, చట్ట, శాసనసభ వ్యవహారాల రాష్ట్ర కార్యదర్శి ఆర్. తిరుపతి జిఓ ఆర్టీలను ఈ నెల 9న జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాలపరిమితి ఉంటుందని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆయా కోర్టులకు సంబంధించి భూ సేకరణయేతర ప్రభుత్వ సివిల్ కేసులను వెంకట్ రెడ్డి, భూసేకరణ కేసులను శ్రీధర్ గౌడ్ 3 సంవత్సరాల వరకు వాదిస్తారని పేర్కొన్నారు. ఎంఎ, ఎల్ఎల్ ఎం చేసిన వెంకట్ రెడ్డి 2002లో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా నమోదు చేసుకుని స్థానిక కోర్టుల్లో ప్రాక్టీసు ప్రారంభించారు. అదేవిధంగా శ్రీధర్ గౌడ్ రెండో సారి ఎజిపిగా నియమితులయ్యారు. వారి నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం ప్రకటించారు.



## తుల్జా భవాని మాత ను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

నేరేడుగోమ్ము అక్టోబర్ 11 వార్త మిర్రర్ :

నేరేడుగోమ్ము మండలం పెద్ద మునిగల్ గ్రామంలో తుల్జా భవాని మాత ఆలయానికి సందర్శించి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఆ ఆశీస్సులు ఎల్లపుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు స్నేహానికి, ఐక్యతకు నిదర్శనం లిరామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు

మిర్యాలగూ, అక్టోబర్ 11:-( వార్త మిర్రర్)గ్రామస్థాయి క్రీడలు ప్రజలలో ఐక్యతకు దోహదపడతాయని ప్రముఖ రైస్ మిల్లర్, చిల్లాపురం రామాలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సహజంగా ఆటగాళ్లలో కలుపుగోలుతనం అధికంగా ఉంటుందని ఈ అంశం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తుందని ఆయన అన్నారు. శుక్ర, శనివారం పాల్గొనే క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఏదైనా స్నేహపూర్వకంగా స్వీకరించాలన్నారు. క్రీడలకు మోదల చిన్న మల్లయ్య, మల్లికంటి గోవింద్ , జానుపాటి కృష్ణంరాజు, మోదల శేఖర్ ల సహకారంతో నిర్వహిస్తున్న క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లికంటి రేణుబాబు, కంచనపల్లి శ్రీనివాస్, సజ్జల నర్సిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ నాయకులు బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, అనుముల స్వరూప్, జానపాటి కరుణాకర్, గంగరాజు, బండ రవి, కొల్లి స్వరూప్ రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధిలో సామూహిక విశేష కుంకుమార్చన

ఎల్బీనగర్, 10 అక్టోబర్ వనస్థలిపురం, సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా జరుగుతున్న వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, సువర్ణ పుష్పార్చన , ఉత్సాహమూర్తులకు అభిషేకం, శ్రీవారి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, పద్మావతి అమ్మవారి సన్నిధిలో సామూహిక విశేష కుంకుమార్చన, తిరువీధి ఉత్సాహం ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు, ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ లు జగదీష్ కుమార్, బీవీ పాపారావు, కే. సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, సహా కోశాధికారి రామలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పి.శ్యామల, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సాంబ శివరావు, కార్యవర్గ సభ్యులు పి. సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, టీవీ రమేష్ బాబు,అశోక్ కుమార్, సలహా దారులు యు. సూర్యనారాయణ, ఎస్.లక్ష్మీనారాయణ, ఈ.చంద్రశేఖర్ రెడ్డి, ఏం. జయ సూర్య, యు అనూప్ కుమార్ ల పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం చక్కటి ఏర్పాట్లను చేశారు.



## దామరచర్ల లోని నాగుల చెరువు సర్వేను 14 లోపు నిర్వహించాలి

మిర్యాలగూడ అక్టోబర్ 11:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలం నాగులచెరువు సర్వేను ఈ నెల 14న ఉదయం 8 గంటలకు నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ రెవిన్యూ. నీటిపారుదల, ల్యాండ్ సర్వే అధికారులను ఈ నెల 10న ఆదేశించారు. దామరచర్లకు చెందిన దీరావత్ శ్రీను లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఈ మేరకు ఆదేశించడంతో సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదు దారుడి సమక్షంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిర్యాలగూడ, దామరచర్ల తహసీల్దార్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ నల్లగొండ సంయుక్తంగా సర్వే నిర్వహించాలని అదే రోజు సాయంత్రం జిల్లా కలెక్టర్ కు నివేదించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ నెల 18న లోకాయుక్త ముందు సర్వే వివరాలు సమర్పించాల్సి ఉంటుందని అందుకు తగిన విధంగా సర్వే నిర్వహించాలని కోరారు.




## మొల్కపట్నంలో డబుల్ బెడ్ ఇళ్లపట్టాలు అందజేసిన సబ్ కలెక్టర్ అమిత్ , ఎమ్మెల్యే

### - ప్రజా పాలనకు ఇక్కడినుంచే పునాదులు పడ్డాయి.. బిఎల్ఆర్

మిర్యాలగూడ ,అక్టోబర్ 11:-( వార్త మిర్రర్) వేములపల్లి మండలం మోల్కపట్నం గ్రామం లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మరమత్తులు చేయించి సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఇంటి పట్టాలను శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అలసత్వంతో పేద ప్రజల సంక్షేమం పట్ల నిర్లక్యం వహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమనడానికి నిదర్శనంగా నేడు మోల్కపట్నం గ్రామంలో సుమారు 18 మంది పేదలకు పట్టాలు ఇవ్వడంతో ప్రజా పాలనకు పునాదులు పడ్డాయని ఆయన అన్నారు.ప్రజా పాలనలో ప్రతీ పేద మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమం అందుతుందని అన్నారు. కార్యక్రమంలో హౌజింగ్ కార్పొరేషన్ జిల్లా అధికారి రాజ్ కుమార్, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, టిడిపి నాయకులు జడ రాములు యాదవ్, మాజీ ఎంపీటీసీ రీముడాల పరశురాములు, మాజి వైస్ ఎంపిపి పాదురి గోవర్ధన, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అన్నదానం

దేవరకొండ అక్టోబర్ 11 వార్త మిర్రర్

లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక దేవరకొండ బస్టాండ్ లో శుక్రవారం నాడు సహస్ర సభ్యురాలు నారని బాలమని తల్లి పానుగంటి బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్ర క్లబ్ ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ ప్రతి ఏటా వారు వారి తల్లి జ్ఞాపకార్థంగా అన్నదానాన్ని చేయడం గొప్ప విషయమని ఆమె పేర్కొన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో నిర్వహించడం గర్వకారణమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ, జెడ్ సి వనం బిక్షమయ్య శిరాందాసు సుదర్శన్, ఈడం వనం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## జేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 10

జేజేఆర్ ఫౌండేషన్, జేజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ జుర్రిగల జ్ఞానేశ్వర్ విజయదశమిని పురస్కరించుకునితన ట్రస్ట్ కార్యాలయంలో 40 మంది చౌటుప్పల్ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో పరిశుభ్రత కోసం తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పారిశుద్ధ కార్మికులు నిత్య శ్రామికులని అలాంటివారికి విజయదశమి పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు

# టీసీఎస్ క్యాంపస్ తెచ్చిన లోకేష్ కు గంటా అభినందనలు

విశాఖపట్నం వార్త మిర్రర్ అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నానికి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్న ఐటీ మంత్రి నారా లోకేష్ కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం తాడేపల్లిలో లోకేష్ ను కలిసిన గంటా భీమిలి అభివృద్ధి గురించి చర్చించారు. టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 10 వేల ఉద్యోగాలు రావడానికి లోకేష్ చూపించిన చొరవను ఇక్కడి ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని గంటా పేర్కొన్నారు. ఐటీతో పాటు టూరిజం, ఫార్మా, విద్యా రంగాల అభివృద్ధికి ఉద్దేశించిన ప్రతిపాదనల గురించి ప్రస్తావించారు. సువిశాలమైన బీచ్ రోడ్ ను వివిధ జోన్లుగా అభివృద్ధి చేస్తే వేలాది మంది స్థానికులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశాఖ గ్రోత్ ఇంజన్ లా ఉపకరిస్తుందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే నాటికి ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లై ఓవర్లు వంటి సమాంతర మౌలిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు అధిగమించేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని లోకేష్ దృష్టికి గంటా తీసుకువెళ్లారు. మెట్రో ఏర్పాటుతో విశాఖ పరిసరాలు శరవేగంగా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుందని, సాధ్యమైనంత త్వరగా ఆ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా చూడాలని కోరారు. ఆర్థిక రాజధాని విశాఖ ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తరచూ వస్తుంటానని, మరిన్ని పరిశ్రమలు వచ్చేలా చూస్తానని లోకేష్ తెలిపారు. విశాఖను దేశంలోకి టాప్ 5 నగరాల్లో ఒకటిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. వచ్చే నెల నుంచి ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని, ఎలాంటి కొరత లేకుండా చూస్తామని గంటాకు లోకేష్ హామీ ఇచ్చారు.





## దుర్గస్థలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి 35 వ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఎల్బీనగర్, 10 అక్టోబర్ వనస్థలిపురం రైతు బజార్ వెనకాల ఉన్న హుడా పార్కు లో దుర్గస్థలి ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 35 వ వార్షిక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు బుద్దోలు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.అమ్మవారు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిచ్చారు. గురువారం రాత్రి బతుకమ్మ పండుగ నువ్వు ఘనంగా జరిపారు. అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దసరా పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంలో ఉంటాయని కమిటీ అధ్యక్షులు బుద్దోలు అర్జున్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విష్ణు, బిక్షపతి, యోగేష్ గౌడ్, మహేష్ గౌడ్, నరేందర్ గౌడ్, టింకు గౌడ్, చంద్రకాంత్ గౌడ్ శంకర్, కొంగరి అంజన్ కుమార్, కిరణ్, బోరం కృష్ణ, నాని గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సోమనాథ క్షేత్రం లో చండీ యాగం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది అక్టోబర్ 11

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి రోడ్ లో ఉన్న శ్రీ సోమనాథ క్షేత్రం లో శ్రీ దేవి శరన్నత్రోత్సవాల భాగంగా శుక్రవారం రోజున సమస్త లోకకల్యాణమై శ్రీ సోమనాథ్ కేంద్రంలో చండీయాగము చేయడము జరిగినది. ఈ చండీయాగమునకు అరేబియా నుండి కే బాలు చంద్ర శ్రీలక్ష్మి శ్రీకాంత్ రెడ్డి సింధు దంపతులు వచ్చి చండీయాగం వేద బ్రాహ్మణుల చండీయాగం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్,మంచి కంటి భాస్కర్,డాక్టర్ రాంప్రసాద్,దంపతులు పాల్గొన్నారు. ఈ చండీయాగం చౌటుప్పల సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ, భక్తులకు అన్న ప్రసాదము పంపిణీ చేయడం జరిగినది..




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు బతుకమ్మ పోటీలలో గెలిచిన మహిళలకు బహుమతులు అందజేత

దేవరకొండ అక్టోబర్ 11 వార్త మిర్రర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మల్లికార్జున స్వామి దేవాలయంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు తమ బతుకమ్మలు ఎంతో చక్కగా పేర్చి గౌరమ్మ భక్తిశ్రద్ధలతో కొలిచారు. సద్దుల బతుకమ్మ అనంతరం బతుకమ్మ సంబరాల్లో భాగంగా లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా విజేతలుగా నిలిచిన వారికి మొదటి విజేత చిలువేరు మధులత,ద్వితీయ పున్న విజయలక్ష్మి, పున్న ఝాన్సీ రాణి లకు బహుమతులను పగిడిమర్రి సతీష్ చంద్ర పావని లు అందజేశారు. కన్సోలేషన్ బహుమతులను పగిడిమర్రి రాధా రాణి (డిసి) పదిమంది మహిళలకు షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసి పగిడిమర్రి రాధా రాణి పగిడి మర్రి సంపూర్ణ-రఘు రాములు పులిజాల ఆదిత్య, జాన్ దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన

### - స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్- యువ కేంద్ర సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వివేకానంద యువకేంద్ర నూతన అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్, యువ కేంద్ర సభ్యులు వంగరి రఘుపతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, నీళ్ల శ్రీధర్ గౌడ్ ,దోర్నాల శీను, దూసరి వెంకటేష్ గౌడ్, ఉప్మా గుల మహేష్ గౌడ్, వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు గొల్లూరి శివానంద్ సాగర్( ఎస్ ఎన్ ఎస్) తదితరులు పాల్గొన్నారు

## గుగ్గిళ్ల గ్రామ ప్రజలకు దసర శుభాకాంక్షలు తెలిపిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలములోని గుగ్గిళ్ల గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటున్నామని,చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుంది' అని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో పండగ నిర్వహించుకోవాలని కోరారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తూర్పునూరి మల్లేష్ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 10 చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని, చౌటుప్పల్ బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తూర్పునూరి మల్లేష్ గౌడ్ ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ ప్రజలు. మండల నాయకులకు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు. అమ్మలు గన్న అమ్మ, మూలపుటమ్మ, ఆ పెద్దమ్మ దుర్గమ్మతల్లి ఆశీస్సుల తో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 11 వార్త మిర్రర్

దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయానికి సందర్శించి,శ్రీ శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఆ తల్లి ఆశీస్సులు ఎల్లపుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,పట్టణ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# 10 శాతం పెరిగిన జీఎస్‌టీ వసూళ్లు

## ఆగస్టులో రూ.1.75 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: జీఎస్‌టీ వసూళ్లు మరో సారి బలంగా నమోదయ్యాయి. ఆగస్ట్‌లో రూ.1.75 లక్షల కోట్లు జీఎస్‌టీ రూపంలో సమకూరింది. 2023 ఆగస్టు నెలలో రూ.1.59 లక్షల కోట్ల ఆదాయంతో పోల్చి చూస్తే 10 శాతం పెరిగింది. ఇక ఈ ఏడాది జూలై నెలకు జీఎస్‌టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లుగా ఉన్నాయి. దీంతో పోల్చితే ఆగస్ట్‌లో స్వల్పంగా తగ్గాయి. 2024 ఆగస్టులో దేశీ లావాదేవీలపై జీఎస్‌టీ ఆదాయం 9.2 శాతం పెరిగి రూ.1.25 లక్షల కోట్లుగా నమోదైంది. దిగుమతి చేసుకున్న వస్తువులపై స్థూల జీఎస్‌టీ ఆదాయం 12.1 శాతం పెరిగి రూ.49,976 కోట్లకు చేరింది. ఇక ఆగస్టులో రూ.24,460 కోట్ల జీఎస్‌టీ రిఫండ్‌లు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెల గణాంకాలో పోల్చితే 38 శాతం పెరిగాయి. రిఫండ్‌లను సర్దుబాటు చేసి చూస్తే, నికర జీఎస్‌టీ ఆదాయం 6.5 శాతం పెరిగి రూ.1.5 లక్షల కోట్లకు చేరింది. పండుగలకు ముందు జీఎస్‌టీ వసూళ్లు 10 శాతం పెరగడం వినియోగం బలంగా ఉన్నట్టు సూచిస్తోందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ ఎంఎస్ మణి పేర్కొన్నారు.

# స్కోడా కొత్త కారు..

గ్లోబల్ మార్కెట్లో అందుబాటులో ఉన్న స్కోడా సూపర్బ్ కారును కంపెనీ సరికొత్త 'స్పోర్ట్‌లైన్' రూపంలో పరిచయం చేసింది. ఇది ప్రపంచ మార్కెట్లో అందుబాటులో ఉన్న కారు కంటే కూడా కొన్ని కాస్మొటిక్ అప్డేట్స్ పొందుతుంది. పేరుకు తగ్గట్టుగానే ఈ కారు స్పోర్టియర్ డిజైన్ పొందుతుంది. స్కోడా సూపర్బ్ స్పోర్ట్‌లైన్ మోడల్ రేడియేటర్ గ్రిల్ ఫ్రేమ్, విండో ఫ్రేమ్‌లు, వెనుకవైపు స్కోడా బ్యాడ్జింగ్‌తో సహా అన్ని క్రోమ్ ఎలిమెంట్‌లు బ్లాక్ కలర్ పొందుతుంటాయి. ఇందులో 18 ఇంచెస్ లేదా 19 ఇంచెస్ డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. ఫ్రంట్ ఫెండర్లు, ఎల్ఈడీ మ్యాట్రిక్స్ హెడ్‌లైట్‌లపై స్పోర్ట్‌లైన్ బ్యాడ్జింగ్ ఉంది. ఇంటీరియర్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.స్కోడా సూపర్బ్ స్పోర్ట్‌లైన్ మల్టిపుల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. పర్ఫామెన్స్ ఎలా ఉంటుందనేది లాంచ్ తరువాత తెలుస్తుంది. అయితే ఈ కారు దాని మునుపటి మోడల్ మాదిరిగా అదే పర్ఫామెన్స్ అందిస్తుందని భావిస్తున్నాము. ఈ కారు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.



# క్రీడలలో గెలుపు ఓటమి సహజం

## ::: రెడ్డి సంఘం అధ్యక్షులు చాడ రాజిరెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలలో భాగంగా రెడ్డి సంఘం అధ్యక్షులు చాడ రాజిరెడ్డి, నిమ్మ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలునిర్వహించడం జరిగింది.గెలుపొందిన విజేతలకు సంఘ సభ్యుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం రెడ్డి సంఘం అధ్యక్షులు చాడ రాజిరెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమి సహజమని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లాభాలు కొనసాగే వీలు నిపుణుల అంచనా

దేశీయ స్టాక్ సూచీల లాభాలు ఈ వారమూ కొనసాగొచ్చని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనా వార్తలు ఈక్విటీ మార్కెట్లను ముందుకు నడిపించవచ్చంటున్నారు. ఆయా దేశాల స్థూల ఆర్థిక గణాంకాలు, అంతర్జాతీయ పరిణామాలు, విదేశీ ఇన్వెస్టర్ల క్రయ విక్రయాలు దలాల్ స్ట్రీట్‌కు దిశానిర్దేశం చేస్తాయంటున్నారు. వీటితో పాటు డాలర్ మారకంలో రూపాయి విలువ, క్రూడాయిల్ కదలికలను ఇన్వెస్టర్లు నిశితంగా పరిశీలించే వీలుందంటున్నారు. 'అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడ్ రిజర్వ్ ద్రవ్య పాలసీ సమావేశం సెప్టెంబర్ 17–18 జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఫెడ్ వడ్డీరేట్లను ప్రభావితం చేసే యూఎస్ తయారీ రంగ, నిరుద్యోగ రేటు, వ్యవసాయేతర పేరోల్ గణాంకాలను ఇన్వెస్టర్లు క్షుణ్ణంగా పరిశీలించవచ్చు. లాభాలు కొనసాగితే నిఫ్టీ ఎగువ స్థాయిలో 25,500 స్థాయిని పరీక్షించవచ్చు. గరిష్ట స్థాయిల వద్ద లాభాల స్వీకరణ చోటు చేసుకుంటే 25,000 వద్ద తక్షణ మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే 24,900 వద్ద మరో మద్దతు ఉంది" అని మెహ్తా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సే తెలిపారు.

యూఎస్ ద్రవ్యోల్బణం, నిరుద్యోగ క్లెయిమ్స్ తగ్గడంతో పాలసీ సర్దుబాట్లకు సమయం ఆసన్నమైందంటూ ఫెడ్ చైర్మన్ పావెల్ వ్యాఖ్యలతో గతవారం సూచీలు ఒకటిన్నర శాతానికి పైగా ర్యాలీ చేశాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు సైతం సెంటిమెంట్‌ను బలపరిచాయి. ముఖ్యంగా విస్తృత స్థాయి మార్కెట్లో చిన్న, మధ్య తరహా షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. సెన్సెక్స్ 1,280 పాయింట్లు, నిఫ్టీ 413 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.

దేశీయ ఆటో కంపెనీల ఆగస్టు వాహన విక్రయ గణాంకాల వెల్లడి కారణంగా ఆటో రంగ షేర్లలో కదలికలు గమనించవచ్చు. ఇవాళ(సోమవారం) భారత్ పాటు చైనా, యూరోజోన్‌లు ఆగస్టు తయారీ రంగ పీఎంఐ డేటాను విడుదల చేయనున్నాయి. అమెరికా ఆగస్టు తయారీ రంగ, వాహన విక్రయ డేటాను మంగళవారం ప్రకటించనుంది.

దేశీయ సేవారంగ పీఎంఐ గణాంకాలు బుధవారం(సెప్టెంబర్ 4న) విడుదల అవుతాయి. ఆగస్టు 31తో ముగిసిన వారం బ్యాంకు రుణాలు, డిపాజిట్ల వృద్ధి గణాంకాలు, ఆగస్టు 24తో ముగిసిన వారం ఫారెక్స్ నిల్వలను ఆర్‌బీఐ శుక్రవారం(సెప్టెంబర్ 6న) విడుదల చేస్తుంది. ఇదే వారాంతాపు రోజున యూరోజోన్ జూన్ క్వార్టర్ జీడీపీ అంచనా డేటా, అమెరికా నిరుద్యోగ రేటు, వ్యవసాయేతర పేరోల్ గణాంకాలను వెల్లడి కానున్నాయి. ఆయా దేశాల ఆర్థిక స్థితిగతులను



ప్రతిబింబిపజేసే ఈ స్థూల ఆర్థిక గణాంకాలు ఈక్విటీ మార్కెట్ల ట్రేడింగ్‌ను ప్రభావితం చేయగలవు.

**ఆగస్టులో రూ.7,320 కోట్ల అమ్మకాలు**

విదేశీ ఇన్వెస్టర్లు ఆగస్టులో రూ.7,320 కోట్ల విలువైన భారత ఈక్విటీలను విక్రయించారు. అధిక వాల్యుయేషన్ ఆందోళనలతో పాటు జపాన్ వడ్డీరేట్ల పెంపుతో యెన్ ఆధారిత ట్రేడింగ్ భారీగా తగ్గడం ఇందుకు ప్రధాన కారణాలు. ఆగస్టులో అమెరికా ఆర్థిక మాంద్య భయాలు, బలహీన స్థూల ఆర్థిక గణాంకాల నమోదు కూడా విదేశీ ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి. అయితే జూలైలో రూ.32,365 కోట్లు, జూలైలో రూ.26,565 కోట్ల విక్రయాలతో పోలిస్తే ఇది తక్కువ కావడం విశేషం. ఇదే నెలలో డెట్ మార్కెట్లో రూ.17,960 కోట్ల పెట్టుడులు పెట్టారు.

"ఎఫ్ఐలు సెప్టెంబర్‌లో కొనుగోళ్లు చేపట్టే వీలుంది. దేశీయ రాజకీయ స్థిరత్వం, స్థూల ఆర్థిక గణాంకాలు, ఫెడ్ వడ్డీరేట్ల తగ్గింపు, మార్కెట్ వాల్యుయేషన్‌లు, రంగాల ప్రాధాన్యత, డెట్ మార్కెట్ ఆకర్షణ అంశాలు విదేశీ ఇన్వెస్టర్ల క్రయ, విక్రయాలపై ప్రభావం చూపొచ్చు" అని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ వీకే విజయకుమార్ తెలిపారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పంచహారతులు బహుకరుణ

దేవరకొండ అక్టోబర్ 11 వార్త మిర్రర్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 9 రోజు శుక్రవారం నాడు శ్రీ వాసవి మాత మహిషాసుర మర్దిని అలంకారంతోను శ్రీ రాజరాజేశ్వరి మాత గజ్జలక్ష్మి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 9 గంటలకు వాసవి మాత అభిషేకం 10.30 గంటలకు 108 మంది వాసవి మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు 11.30 నిమిషాలకు సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగా నీలా పాండురయ్య సుగుణమ్మ ల కుమారుడు నీల రవికుమార్ స్వాతి ల పంచహారతులు బహుకరించారు.అనంతరం తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కమిటీ చైర్మన్ రాచమల్ల వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు వనపర్తి మురళి వాసవి కళ్యాణ మండప అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు మండలాలు అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ జిల్లా మాజీ ఆర్య సంఘ అధ్యక్షులు మల్లయ్య కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ నీల రవికుమార్ స్వాతి నాళ్ళ విజయలక్ష్మి తేలుకుంట్ల రవి శైలజ కాంగ్రెస్ లో బిక్కుమాండ్ల సిద్ధార్థ ఉప్పల శ్రీనివాసులు నీలా సంజీవ్ కుమార్ గట్టు మోహనయ్య ఉప్పల రాంబాబు వాసవి మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# జీవో 18 జారిపై సగర సంఘం హర్షం : ఉప్పరి శేఖర్ సగర

## మాట ఇచ్చి 24 గంటలలో జీవో జారి చేసిన సీఎం కు ధన్యవాదాలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అసెంబ్లీ తీర్మానం చేయడంతో పాటు రాబోయే 60 రోజులలో కుల గణనను పూర్తి చేయాలని ప్రణాళిక శాఖ కు బాధ్యతలు అప్పగిస్తూ జీవో 18 ని విడుదల చేయడం పట్ల తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల నాయకులం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చర్చలు జరిపిన 24 గంటల లోపు జీవో జారీ చేయడం శుభ పరిణామమని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర తెలిపారు. గత అనేక దశాబ్దాల కాలంగా పోరాటం సాగిస్తున్న బీసీ ఉద్యమకారుల ఆశలు నెరవేరే సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. సమగ్ర కుల గణన చేపట్టడం ద్వారా మెజారిటీ జనాభా కలిగిన బిసి వర్గాలకు మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జారీ చేసిన జీవో ప్రకారం రాబోయే రెండు నెలల్లో జనగణన పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధత కల్పిస్తూ ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తమకు పూర్తి విశ్వాసం ఉందని తప్పకుండా సమగ్ర కులగనన పూర్తి చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని శేఖర్ సగర విజ్ఞప్తి చేశారు.

# టర్మ్ ఇన్సూరెన్స్‌తో ఆర్థిక భద్రత

**మ**న పరోక్షంలో మన కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు సమర్థమంతమైన మార్గాల్లో నిస్సందేహంగా టర్మ్ ఇన్సూరెన్స్ కూడా ఒకటి. ఇది పూర్తిగా ప్రొటెక్షన్‌పై మాత్రమే ఫోకస్ చేసే సరళతరమైన బీమా పథకం. పాలసీదారు మరణించినా కుటుంబ పరిస్థితి తల్లకిందులు కాకుండా ఆర్థికంగా భరోసా అందించే టర్మ్ ఇన్సూరెన్స్‌ను తీసుకునేందుకు పలు కారణాలు ఉన్నాయి. అవేమిటంటే..

ఆదాయ నష్టం నుంచి రక్షణ: సంపాదించే కుటుంబ పెద్ద కన్నుమూస్తే ఆదాయం నిల్చిపోయి ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం కాకుండా టర్మ్ ఇన్సూరెన్స్ కాపాడుతుంది. ఉదాహరణకు నలుగురు సభ్యులున్న కుటుంబంలో ఏకైక సంపాదనపరుడైన పాలసీదారు ఇటు ఇంటిరుణం చెల్లిస్తూ అటు పిల్లల చదువులకూ కడుతున్నారనుకుందాం. దురదృష్టవశాత్తూ ఒకవేళ ఆయన మరణించిన పక్షంలో టర్మ్ ఇన్సూరెన్సు పిల్లల చదువు ఖర్చులు, రుణాల చెల్లింపు, జీవనం సాగించడానికి అవసరమయ్యే నిధులను సమకూర్చగలదు.

చౌకైనది: టర్మ్ ప్లాన్లతో తక్కువ ప్రీమియంలకే అత్యధిక కవరేజీ లభించగలదు. ముఖ్యంగా యుక్తవయస్సులో ఉన్నప్పుడు తీసుకుంటే రిస్కులు తక్కువ కాబట్టి కాబట్టి ప్రీమియంలు మరింత తక్కువగా ఉంటాయి. కనుక 20లలో లేదా 30లలో ఉన్నప్పుడు టర్మ్ పాలసీని తీసుకోవడానికి ప్రాధాన్యమివ్వాలి.

రుణాలకు కవరేజీ: పాలసీదారు ఏవైనా రుణాలు తీసుకున్నా వాటిని తీర్చేందుకు కూడా టర్మ్ ఇన్సూరెన్స్‌తో కవరేజీ లభించగలదు. ఇది మీ ఆర్థిక పరిస్థితులు, మీపై ఆధారపడిన వారి అవసరాలు, లైఫ్‌స్టయిల్, భవిష్యత్ లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. బండగుర్తు ఏమిటంటే వార్షిక ఆదాయానికి 10 రెట్లు అధికంగా లైఫ్ కవరేజీ ఉండాలి. అదనంగా ద్రవ్యోల్బణం, నిర్దిష్ట ఆర్థిక లక్ష్యాల్లాంటివి కూడా పరిగణనలోకి తీసుకుంటే ఎంత కవరేజీ అవసరమవుతుందనేది ఒక అవగాహనకు రావచ్చు. చివరగా చెప్పాలంటే.. మీ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాల్సిన అవసరం గురించి అర్థం చేసుకునేందుకు, మీకేదైనా అయితే మీ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవగలిగే వారు ఎవరైనా ఒక అయిదుగురు ఉన్నారేమో ఆలోచించి చూడండి. నా మిత్రులను అడిగితే ఏదో ఒకటో రెండో పేర్లు చెప్పారు. కొందరైతే అదీ లేదు. కాబట్టి ఏదైనా జరిగితే మానసికంగా భరోసానిచ్చేవారు చాలా మందే ఉన్నా ఆర్థికంగా వెన్నంటి ఉండేవారు అంతగా ఉండరనేది ఇది తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడానికి టర్మ్ ఇన్సూరెన్స్ ఎంతగానో తోడ్పడగలదు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038